# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 116 | వరంగల్ | గురువారం, 15 జనవరి 2026 | పేజీలు : 02




పాలకుర్తి వాణి పాఠకులకు,
శ్రేయోభిలాషులకు,
ప్రకటనలకర్తలకు సంక్రాంతి పండుగ

## శుభాకాంక్షలు

**సంక్రాంతి పర్వదినం సందర్భంగా 'పాలకుర్తి వాణి' కార్యాలయానికి నేడు సెలవు. కావున శుక్రవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం..**

*- ఎం.డి, పాలకుర్తి వాణి*

---



### భోగి మంటలతో బీఆర్ఎస్

## నిరసన ప్రదర్శన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** సంక్రాంతి సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు బానోత్ మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల కరపత్రాలను భోగి మంటలలో వేసి నిరసన తెలిపారు. బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్ హాజరై మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు కనీస స్థాయిలో కూడా అమలు చేయలేకపోయిందని విమర్శించారు. ఎన్నికల వేళ పెద్ద ఎత్తున ప్రచారం చేసిన గ్యారంటీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, మేనిఫెస్టోలో పొందుపరిచిన 420 హామీల అమలుపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చూపుతోందని ఆయన ఆరోపించారు. మండల యువజన నేతలు లకావత్ వెంకట్ నాయక్, సతీష్ కుమార్, శోభన్ ముదిరాజ్, వెంకటేష్ గౌడ్, యశ్వంత్ , రవివర్మ, దారావత్ ప్రవీణ్, దారావత్ సుధాకర్, మల్లేష్, అంజనేయులు, బానోత్ సురేష్, తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతిలో అక్రమాలు

- జనగామలో వెలుగు.. రాష్ట్రవ్యాప్తంగా కదలికలు
- పాలకుర్తి లోనూ కలకలం!
- సవాల్ గా తీసుకున్న సర్కార్
- ప్రత్యేక బృందాల అదుపులో నిందితులు
- నెట్ నిర్వాహకులతో విచారణ వేగవంతం

పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి: భూ భారతిలో అవినీతి, అక్రమాలు రోజురోజుకు తారస్థాయికి చేరుతున్నాయి. మీసేవ, నెట్ కేంద్రాలు, ఆన్లైన్ ఆపరేటర్ల బాగోతం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపుతుంది. ఇటీవల జనగామ జిల్లా కేంద్రంలో వెలుగు చూసిన ఈ ఘటనతో అటు సర్కార్ కూడా అప్రమత్తమయింది. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రత్యేక టీములతో విచారణ వేగవంతం చేసి నివేదిక సమర్పించాలని క్యాబినెట్ కోరింది. అటు సీసీఎల్ఏ కూడా అప్రమత్తమై లోటుపాట్లను సరిచేసింది. కీలక వ్యక్తులను అదుపులో తీసుకుని ప్రత్యేక బృందం సభ్యులు విచారిస్తున్నారు కూడా. ఏ ఏ కేంద్రాల నుంచి ఎంత పెద్ద మొత్తంలో భూభారతిని ఆసరాగా చేసుకుని అవినీతి అక్రమాలు జరిగాయో నిఘువర్గాల సభ్యులు రహస్యంగా ఆరాధిస్తున్నారు.

### పాలకుర్తిలోనూ అడుగులు పడ్డాయా!

భూభారతిని ఆసరాగా చేసుకుని అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ నిర్వాహకులు కొందరు పాలకుర్తిలో కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఓ కేంద్రం నిర్వాహకుడిని విచారించారు కూడా. జనగామతో పాటు పాలకుర్తిలోని పలు ఆన్లైన్ నెట్ నిర్వాహకులను ప్రత్యేక బృందం సభ్యులు అదుపులో తీసుకుని దశలవారీగా విచారిస్తున్నారు. విస్తు పోయే నిజాలు వెలుగులోకి వస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి పాలకుర్తిలో కొందరు ఎమ్మార్వో ఆఫీస్ లోని



సిబ్బంది, అధికారులతో మంతనాలు చేసుకొని స్లాట్లు చేయిస్తున్నారు. బుకింగ్ స్లాట్లలో లోటుపాట్లు ఉంటే సవరణలు సరిచేసి మరి డబ్బులు దండుకుంటున్నారే అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఓ ఆపరేటర్ ఇలాంటి వ్యవహారాల్లో జోక్యం చేసుకోను దండుకున్నట్లు పలువురు చెప్పడం విస్మయానికి గురిచేస్తుంది. తాసిల్దార్ కార్యాలయానికి సమీపంలోని కేంద్రాల నిర్వాహకులు కూడా జోక్యం చేసుకొని వారికి వత్తాసు పలికి సహకరించారు కూడా. ఈ విషయంపై అధికారులను వివరణ కోరగా మాట్లాడేందుకు నిరాకరించారు. చరవాణిలో కూడా స్పందించలేదు.




# ఎమ్మెల్యే, ఝాన్సీరెడ్డిపై అసత్య ప్రచారం సరికాదు

■ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ

పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్: ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి లపై బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి దయాకర్ రావు కక్షపూరిత రాజకీయాలను చేశాడని, ఆ విషయం నియోజకవర్గంలోని ప్రజలందరికీ తెలుసునని వారన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు రాజకీయాలకి అతీతంగా అందిస్తున్న ఘనత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి అని వారన్నారు .చట్టం తన పని తాను చేసుకోబోతుందని వారన్నారు. చట్టం చేసే పనికి తాము ఎప్పుడూ అడ్డుపడేది లేదని, కావాలని కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్యేను పిసిసి ఉపాధ్యక్షురాలు బదనం చేయడం తప్ప ఎలాంటిది లేదని వారన్నారు. సొసైటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, చెన్నూరు సర్పంచ్ కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ గద్దం యాక సోమయ్య, బైరు భార్గవ్,జలగం కుమార్, సలీం, భాస్కర్, బొమ్మగాని భాస్కర్, కత్తుల నరేష్ యాదవ్,పులి గణేష్, ఎండి. యాకుబ్, మణెమ్మ, పన్నీర్ వెంకన్న, పెనుగొండ రమేష్, గుగ్గిల్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**పాలకుర్తి వాణి, జనగామ :** జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రంగవల్లుల ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాలా మంది మహిళలు పాల్గొని రోడ్డు భద్రత సంబంధించిన రంగవల్లులు ప్రదర్శించారు. రవాణా శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# యువత క్రీడాలపై దృష్టి సారించాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** యువత క్రీడల పై దృష్టి సారించి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పాలకుర్తి ఎస్ఐ దూలం పవన్ కుమార్ అన్నారు.జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో కీర్తిశేషులు వడ్లకొండ హర్షవర్ధన్ రెడ్డి స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి గ్రామస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను నిర్వహించారు. ఈ క్రీడలలో ఎస్సై ముఖ్య అతిథిగా పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లసాని కలిగిస్తాయని తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలకు ప్రోత్సహించాలని సూచించారు.ఈ క్రీడలలో హర్షవర్ధన్ తల్లిదండ్రులు విజయ వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప, ఉప సర్పంచ్ గుగ్గిళ్ళ కళ్యాణ్, వార్డు మెంబర్లు బోరెడ్డి మల్లారెడ్డి, గుగ్గిళ్ళ ప్రేమ్ కుమార్ భాష బోయిన రవి, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, క్రీడల నిర్వాహకులు బసిరెడ్డి అజిత్, చింతల రఘువరన్ , తేజ, రవీంద్రుడు పాల్గొన్నారు



# కళ్యాణం షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** సంక్రాంతి పండుగ పర్వదినం ను పురస్కరించుకొని జనగామ జిల్లాపాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో కళ్యాణం షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు యాజమాన్యం ముగ్గుల పోటీలు నిర్వహించారు. లక్కీ డ్రా లో విజేతలకు భానుతుల అందజేశారు. అందులో మొదటి బహుమతిగా మడత రజిత రెండో బహుమతిగా యు రమ్య కు చీరలు అందజేశారు.మూడో బహుమతిగా దుస్సభాను కు అందజేశారు. కళ్యాణం షాపింగ్ మాల్ వచ్చే కస్టమర్లను దృష్టిలో పెట్టుకుని వారికి కూడా సంక్రాంతి పండుగ బహుమతిగా తులం బంగారం లక్కీ డ్రా నిర్వహించారు. అందులో లక్కీ డ్రా లో ఒక్కొక్కరికి గ్రామ్ బంగారం చొప్పున 10 మందికి 10 గ్రాముల బంగారన్నీ కళ్యాణం షాపింగ్ మాల్ యజమాన్యం పగడాల లత శ్రీధర్ గార్లు అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి ఎస్సై పవన్ కుమార్, గూడూరు గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప పుల్లయ్య షాపింగ్ మాల్ స్టాప్ పాల్గొన్నారు.

# జాతరలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో ఈ నెల 16 న జరిగే ఆలేటి ఎల్లమ్మ జాతర సందర్భంగా ఆలేటి ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని వెస్ట్ జోన్ డిసిపి రాజ మహేందర్ నాయక్ సందర్శించి ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం జాతర బందోబస్తును పరిశీలించి జాతర సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దొంగతనాలు జరుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ జానకీ రామ్ రెడ్డి,పోలీస్ సిబ్బంది,ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను రక్షించండి

■ సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ డిమాండ్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కోట్ల విలువైన ప్రభుత్వ భూముల్ని కాపాడాలని వాటిని ప్రజా అవసరాలకు ఉపయోగించాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆ పార్టీ విలేకరుల సమావేశాన్ని పాలకుర్తిలో నిర్వహించింది. రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య, రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజ రజిత మాట్లాడారు. పాలకుర్తిలో ప్రభుత్వ అసైన్డ్, ఇనాం, కాందిశీకుల భూములు అన్యాక్రాంతం అయ్యాయని, కాంగ్రెస్, బిఆర్ఎస్ అనే పార్టీ తేడా లేకుండా ఆక్రమించారని విమర్శించారు. అక్రమంగా ఆక్రమించిన ఆస్తులను కాపాడుకునేందుకు పార్టీలు మారుతున్నారని, అధికార పార్టీలో చేరుతున్నారని వారు అన్నారు. ఆక్రమించిన భూములను పాలకుర్తిలో 1100 మంది నిరుపేదలు ఉన్నారని, ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల కోసం, క్రీడా మైదానం కోసం ఇతర ప్రజా అవసరాల కోసం ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని వినియోగించాలని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యులు జీడి సోమయ్య, మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు, నాయకులు తూర్పాటి సారయ్య, గాయాల బాబు, యువజన సంఘం జిల్లా నాయకులు పెద్ది రాహుల్ తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341